

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 24 అక్టోబర్ 2024 13 పేజీలు


# పథకం ప్రకారమే హత్య..

- చంపడానికి ముందుగానే కత్తి కొనుగోలు చేసిన తమ్ముళ్ళు..
- తమ్ముళ్లకు సహకరించిన మరో వ్యక్తి
- నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు

**సూర్య మెట్‌పల్లి:-**

భూతగాదాలతో అన్నను చంపాలని కత్తి కొనుగోలు చేసిన తమ్ముళ్లు. అన్నతో గొడవలు ఉన్న మరో వ్యక్తితో చేతులు కలిపి పన్నినపథకం ప్రకారం రక్తం పంచుకొని పుట్టిన అన్నను కడతేర్చారు. ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు ఈ మేరకు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు వివరాలను వెల్లడించారు. మల్లాపూర్ మండలం ఓబులాపూర్ లో హత్య చేయబడ్డ పల్లపు సాయిలు (36) అనే వ్యక్తికి మృతుని తమ్ముళ్లయిన పల్లపు చందు, పల్లపు చిన్ని, మరో వ్యక్తి గొల్ల సోమయ్య అనే వారితో గత కొద్ది రోజులుగా పొలం వద్ద భూ వివాదం, ఇంటి స్థలంలో కొన్ని సంవతరాల నుంచి గొడవలు జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరినొకరు కొట్టుకోవడంతో మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయ్యాయి. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ కూడా పెట్టారు. అయినప్పటికీ వివాదం (మిగతా 2లో)



రాత్రి 10 దాటితే..

# అనధికార కర్ఫ్యూ..!!

- 144 సెక్షన్ ను తలపిస్తున్న పల్లెలు.
- శునకాలతో గ్రామాల్లో భయం.. భయం..
- పల్లె నుండి పట్నం వరకు స్వైర విహారం..

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పల్లె నుండి పట్నం వరకు ఎక్కడైనా రాత్రి 10 గంటలు దాటితే 144 సెక్షన్ అమల్లో ఉన్నట్టుగా పరిస్థితి మారి పోయింది. రాత్రి వేళల్లో 10 గంటలు దాటాక గ్రామం మొదలుకొని పట్నం వరకు ఎక్కడికి వెళ్లినా గ్రామ సింహాలు రహదారుల వెంట కాపలా కాస్తున్నాయి. తప్పి దారి వస్తే దాడి చేయడం.. పిక్కలు పీకడం.. మామూలై పోయింది. శునకాల స్వైర విహారంతో వచ్చిన దారినే మళ్లీ వెనక్కి వచ్చేలా పరిస్థితి మారింది. రోజురోజుకు కుక్కల జాతి అభివృద్ధి చెంది ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో ప్రతి పట్టణంలో వందలాది కుక్కలు రోడ్లపై పహారా చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అది కాకుండా చిన్న పిల్లలపై దాడి చేసి ప్రాణాలు తీస్తున్న సంఘటనలు కోకొల్లలు. 2లో

పెండింగ్ పి.ఎం.ఎఫ్.ఎం.ఈ రుణాల

# మంజూరు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- పి.ఎం.ఎఫ్.ఎం.ఈ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియాకు

# రూ.6 కోట్ల 45 లక్షల విడుదల

- సంవత్సర కాలంలో గల్ఫ్‌లో 160 మంది తెలంగాణ కార్మికులు మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ మృతుల కుటుంబాలకు (మిగతా 2లో)



రెండు వారాల్లో ఎక్స్టర్నల్ ఉద్యోగ నియామక

# ప్రక్రియ పూర్తి చేయాలి

- త్వరలోనే 599 మంది ఎక్స్టర్నల్, 300 కారుణ్య నియామక అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత
- సింగరేణి రిక్రూట్మెంట్ సీఎండీ ఎన్.బలరాం సమీక్ష



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లోని వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ శ్రీ ఎన్.బలరాం సంబంధిత అధికారులను ఆదేశించారు. 272 పోస్టులకు గురువారం(24వ తేదీ) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో ఆయన అధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక సమీక్ష నిర్వహించారు. వీలైనంత త్వరగా సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు (మిగతా 2లో)

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో

# ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

- రక్తదాన శిబిరం ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో





# ప్రతి గింజను కొంటాం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పండించే ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్, బాలయ్యపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి, నర్సింగపూర్, మల్లాపూర్, మన్నెంపెల్లి, పోరండ్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయంలో ధీమాగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిందని, తరుగు పేరిట రైతులను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటును వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి రైతులను కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్, ఎస్.కొండల్ రావు, పోలు రాము, పోలు రమేశ్,గడ్డం రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, మాచర్ల అంజయ్య, డి.సంపత్ రెడ్డి, అలువాల కుమార్, కొత్త రాజిరెడ్డి, సిహెచ్ రవి, లింగయ్య,చిట్టిబాబు, సంపత్, మల్లేశం, యాదయ్య, ఆశిక్ పాషా, ఎస్.సమ్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు యస్. జి.ఎఫ్ జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బ్యాడ్మింటన్ చాలా విశిష్టమైన క్రీడా అని, విలువైన క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచ ంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారని చెప్పారు. ఈ క్రీడా ద్వారా ప్రత్యేకంగా శారీరక దేహదారుద్యాన్ని పెంపొందించుకోవచ్చని, రోజువరి కార్యకలాపాలను ఎటువంటి అలసట లేకుండా చేసుకోగలుగుతామని చెప్పారు. ఈ క్రీడ పట్ల దృష్టి సారిం చడానికి పాఠశాలలోని అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేసి చేయూత నిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి యస్. జి.ఎఫ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి హర్షిత్, 9వ తరగతి, మీనకేతన్, 9వ తరగతి, ప్రసన్నకుమార్, 9వ తరగతి, రవి కార్తిక్, 9వ తరగతి, సుశాంత్, 10వ తరగతి లు అండర్ 17 బాలుర విభాగం, సంజన, 9వ తరగతి, హిరన్య, 10వ తగతి అండర్ 17 బాలికల విభాగం, తనీష్ రెడ్డి, 8వ తరగతి అండర్ 14 బాలుర విభాగం, మేఘన, 8వ తరగతి అండర్ 14 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో నిర్వహించబోయే పోటీలలో పాల్గొనడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ విజేతలందరికి పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలు అందజేసి చక్కని ప్రణాళికలను రూపొందిచుకొని అపూర్వ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**సూర్య, చొప్పదండి**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ జి. అనూష ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో గీత విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొనగా పోలీస్ స్టేషన్లో విధులు ఎలా నిర్వహిస్తారు, ఎలా కేసులు రిజిస్టర్ చేస్తారు, రికార్డులు మెయిన్టైన్ గురించి వివరించారు. అలాగే తుపాకులు,టెక్నాలజీ,ఆపద సమయంలో ఎలా రెస్పాండ్ అవుతారు,డయల్ 100 ఏ విధంగా పనిచేస్తుంది తదితర అంశాలు విద్యార్థులకు వివరించారు.ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారికి ఉన్న సందేహాలను అడిగి నివృతి చేసుకున్నారు. ఇందులో గీత విద్యాలయం ప్రిన్సిపల్ లింగరావు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ SGF జిల్లా కో కో పోటీలో రన్నర్-అప్‌గా మెరిసింది

**సూర్య కరీంనగర్ టౌన్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్లో 7వ తరగతి విద్యార్థిని రిషా పి, 68వ SGF జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అద్భుతమైన నైపుణ్యాలు ప్రదర్శించింది. ఆమె కో కోలో రన్నర్-అప్ స్థానం సాధించి, ఆమె అద్భుతమైన ప్రదర్శనకు గుర్తింపు పొంది ంది, తద్వారా క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో స్కూల్‌కు అంకితభావాన్ని చూపించింది.ఈ సందర్భంలో, స్కూల్ డైరెక్టర్ సౌగాని అనుదీప్ , రిషా జిల్లా స్థాయిలో సాధించిన ఈ అద్భుతమైన విజయానికి ప్రశంసించారు, ఆమెకు వెండి పతకం అందించారు. క్రీడాతత్వం, స్థితిస్థాపకత ప్రాముఖ్యతను ఆయన ఎత్తిచూపి, నిజమైన విజయం గెలిచేలోపే కాకుండా, ఈ ప్రయాణంలో ప్రదర్శించిన స్థితిస్థాపకత, నిర్ణయాత్మకతలో ఉంటుంది అని ఆయన గుర్తుచేశారు. రిషా యొక్క ప్రదర్శన పట్ల ఆయన గర్వాన్ని వ్యక్తం చేశారు. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ టీమ్ వర్క్ , స్థితిస్థాపకతను అభివృద్ధి చేసేందుకు అంకితంగా ఉంది, ఇవి భవిష్యత్తులో అన్ని ప్రయత్నాలలో సహాయపడతాయి.రిషా, ఆమె తల్లిదండ్రులు, కోచ్‌లు, ఈ ప్రయాణంలో మోటివేషన్ మరియు మార్గదర్శకత అందించినందుకు కృతజ్ఞతలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానందలో టొబాకో ఫ్రీ యూత్ పై అవగాహన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 లో భాగంగా బుధవారం కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పొగాకు నియంత్రణ సూపర్వైజర్ అండ్ సైకాలజిస్ట్ డి.రమణాకర్ మాట్లాడుతూ యువత పొగ త్రాడడం వలన తన సంతాన సామర్థ్యాన్ని 30% వరకు కోల్పోతాడని అలాగే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం కాబట్టి యువత చెడు వ్యసనాలకు బానిసవకుండా మంచి ఆదర్శప్రాయమైన జీవితమును ఎన్నుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అదికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లతో అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్,బి మహేష్ ఏవో బి శ్రావణ్ కుమార్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ బి. రామేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పనులు ప్రారంభించిన పురుమల్ల

**సూర్య కొత్తపల్లి**



బొమ్మకల్ గ్రామంలోని, విజయ్ నగర్ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్లో ఓపెన్ జిమ్ పనులను కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించినారు.ఇట్టి కార్యక్రమంలో.. తాజా మాజీ ఉప సర్పంచ్ ఇష్టియాక్ అహ్మద్, కమిటీ అధ్యక్షులు సాజిద్, ప్రధాన కార్యదర్శి మునీబ్, తాజా మాజీ ఎంపీటీసీ బద్రున్నిస పాషా,,కరీంనగర్ రూరల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ షాహనవాజ్ ఉద్దీన్, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శభాష్ ఉల్ల ఖాన్, హమీద్ కాలని వసూలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా విచారణ జరిగేలా చూడండి

### - కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన మాజీ కార్పొరేటర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ని కలిసేందుకు వెళ్లిన మాజీ కార్పొరేటర్ వెండి చంద్రశేఖర్‌ను అవమానించిన సంఘటనపై త్వరితగతిన విచారణ జరిపి తనకు తగిన న్యాయం చేయాలని కోరుతూ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. 44వ డివిజన్ కి తన భార్యా మెండి శ్రీలత ప్రాతినిథ్యం వహిస్తుందని, అభివృద్ధి నిధుల విషయమై నగర మేయర్ సునీల్ రావుని ప్రశ్నించగా తనను సైతం అవమానించారని తెలిపారు. ఈ రెండు సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, తాము ఫిర్యాదు చేసిన వ్యక్తుల ఫోటో కాల్ దృష్టిలో పెట్టుకోకుండా, పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి నివేదిక పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ అధ్యక్షులు కుమార్, బ్రాహ్మణపల్లి యుగంధర్, మహమ్మద్ జమీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కొత్తపల్లి**



శ్రీ రేణుకా మాత గౌడ సంఘము చింతకుంట బుధవారం ఉదయం 10 గంటలకు సర్వాయి పాపన్న శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ బుర్ర పరశురాం మండల అధ్యక్షులు ఆంజనేయులు వివిధ సంఘాల అధ్యక్షులు మరియు గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల మొండయ్య గణపతి తిరుపతి మెరుగుశ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్ మాజీ ఎంపీటీసీలు మడుపుమోహన్ పెరుమాండ్ల నిర్మల పట్టెం శారద లక్ష్మీనారాయణ తిరుపతి నాయక్ విగ్రహము దాతఉప సర్పంచ్ మంగ రాణి మరియు గౌడ సంఘ పాలకవర్గం ఆంజనేయులు బొమ్మలయ్య శీను మనోజ్ వేణు గోపాల్ శ్రీనివాస్ తిరుపతి కార్తీక్ శశిధర్ శ్రవణ్ నాయక్ రేణయ్య వివిధ కులాల పెద్దలు గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత అలువాల విష్ణు ను పరామర్శించిన బీసీ నాయకులు

**సూర్య కొత్తపల్లి**



జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు - రమ్యకృష్ణ దంపతులకు గత వారం క్రితం రోడు ప్రమాదం జరిగి విష్ణు భార్య పరమపదించగా, విష్ణు కు కాలు చేతులు విరగాయి, ఈ రోజు వారిని వారి స్వగ్రామం రామడుగు మండలం, గోపాల్రావుపేట గ్రామంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ పరామర్శించారు, అనంతరం రమ్యకృష్ణ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అందరితో ఆప్యాయంగా ఉండే సోదరిని పోగొట్టుకోవడం దురదృష్టకరమని, విష్ణు కుటుంబానికి తీరని లోటని ఆ భగవంతుడు ఈ కుటుంబానికి అండగా ఉండలని కోరుకున్నారు. ఆయన వెంట బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ సిరిసిల్ల జిల్లా కన్వీనర్ కొక్కుల ప్రసాద్, నాయకులు చిట్కూరి శ్రీనివాస్, పెంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన దినసరి కూలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారంనాడు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో, కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కోతి శ్రీనివాస్ (27) పాల్గొని రక్తదానం చేసారు. అయితే చేపలు పట్టుట , దినసరి కూలిగా గల శ్రీనివాస్ తన భార్య(24) ఇద్దరు పిల్లలు అయిన కొడుకు ప్రియాన్స్ (5), కూతురు ఆద్య (1) లతో సహా కుటుంబ సమేతంగా గన్నేరువరం నుండి కరీంనగర్ పోలీసు కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి చేరుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి వారిని తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. పోలీసు కమీషనర్ వెంట రిజర్వు ఇన్స్పెక్టర్ సంక్షేమం శ్రీధర్ రెడ్డి వున్నారు.

# మహిళ డిగ్రీ కళాశాల లో మౌలిక సదుపాయాలు కల్పన కు కృషి చేస్తా

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**

మహిళ డిగ్రీ కళాశాల లో మౌలిక సదుపాయాలు కల్పన కు కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 5 కోట్ల తో అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.గత 30 సం,రాలుగా తనకు కళాశాలతో అనుబంధం ఉందన్నారు. కళాశాల లో 1 కోటి 8 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు,3 కోట్ల 92 లక్షలతో రెండస్తులలో అదనపు తరగతి గదులు,ఆధునిక టాయిలెట్ ల,ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జగిత్యాల లో ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేయటం జరిగింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కళాశాల



240 సీట్లు రద్దు కావడం జరిగింది అని,మళ్ళీ జగిత్యాల లో ఎస్సీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశాం అని అన్నారు.బీర్పూర్ మండలం లో కస్తూర్బా గాంధీ కలశాల మంజూరయ్యింద న్నారు. ఇది పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది.దీపావళి తర్వాత ప్రారంభం కానుందన్నారు.స్వయం ప్రతిపత్తి రావడం జగిత్యాల జిల్లా విద్యార్థులకు చాలా ఉపయోగం, విద్యార్థులు వృత్తి విద్య కోర్సుల పట్ల ఆలోచన చేయాలని కోరుతున్న అన్నారు. అందరూ మూస పద్ధతిలో ఒకే కోర్సు లు చదవడం వల్ల ఉద్యోగాల సాధనలో వెనకబడతారన్నారు. పోటీ పరీక్షల నిరుద్యోగులకు ఎస్సీ రెసిడెన్షియల్ స్టడి సెంటర్ కూడా అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,ప్రిన్సిపల్ రామ కృష్ణ, ప్రిన్సిపల్ అశోక్, ఈ ఈ ఎడ్యుకేషన్ అనిత సింగ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్, సభ్యులు డా.శ్రీలత,ఖాన్ జియా,కౌన్సిలర్ లు చుక్క నవీన్,కూసరి అనిల్, కోరే గంగమల్లు, కూతురు రాజేష్,క్యాదాసు నవీన్, పిట్టధర్మరాజు, మస్కూ నారాయణ రెడ్డి, నాయకులు రామ్మోహన్ రావు,డిష్ జగన్, చేట్పల్లి సుధాకర్,గడ్డం నారాయణ రెడ్డి, సుమన్ రావు, కూతురు శేఖర్,గట్టు రాజు, పోతునుక మహేష్,ప్రవీణ్ రావు,రాజు, శ్రీనివాస్, సంకే మహేష్,శ్రీనివాస్ రావు, ముకీద్,అజిత్ రావు,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య- కోరుట్ల**



ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని బిలాల్ పుర (21 వార్డ్) లో ఎల్ఆర్ఎస్ అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ పనితీరును ముందస్తు ఆకస్మికంగా మెట్పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్ తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణములు లో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ లో పని చేసే ఉద్యోగికి వైద్య పరీక్షలు

**సూర్య, కోరుట్ల టౌన్**

ఆర్టీసీ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగికి హెల్త్ చెకప్ డాక్టర్ భోగ శంకర్, కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ లు అన్నారు. కోరుట్ల డిపోలో బుధవారం ఎం.డి సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్-%ా% ను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో వైద్యులు శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ ఎం.డి ఆదేశాల మేరకు ఉద్యోగితో పాటు వారి జీవిత భాగస్వాములకు కూడా హెల్త్ చెకప్ చేయాలనే ఆదేశాలతో ఈ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను నిర్వహించినట్లు, అలాగే డాక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులను వారి భాగస్వాములను ఉద్దేశించి ఆరోగ్యానికి సంబంధించిన తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్,ట్రాఫిక్ సూపర్డెంట్,అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్,సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మరియు ఉద్యోగులు వారి జీవిత భాగస్వాములు పాల్గొన్నారు.




# మత్స్యకారులకు అండగా ఉన్నది కేసీఆర్ ప్రభుత్వమే

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ - పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల**

**సూర్య మెట్‌పల్లి:-**

మత్స్యకారులకు అండగా ఉన్నది, మత్స్యకారుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ కార్యక్రవ వాన్ని చేపట్టింది బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వమే అని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మత్స్యకారులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా రని. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పెద్ద చెరువులో మత్స్యకారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను మత్స్యకారులు తో కలిసి విడుదల చేశారు. మత్స్యకారులకు జూన్ లో చేప పిల్లలను పంపిణీ చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్టోబర్ నెలలో పంపిణీ చేస్తుందని దీనివలన మత్స్యకారులు నష్టపోతారని ఈ పంపిణీ కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని కాంక్షించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులు నిండుకుండలా ఉండే విధంగా నీటితో



నింపిందని. కేసీఆర్ కృషి వలన చెరువులు నీటితో కళకళలాడుతున్నయని. మత్స్యకారులకు సబ్సిడీ విధానంతో వాహనాలను అందజేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఒక్క పథకాన్ని కూడా మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టలేదని గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను నీరుగార్చే విధంగా వ్యవహరి స్తుందని లక్ష పైచీలుకు చేప పిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 60 వేల చేప పిల్లలు మాత్రమే పంపిణీ చేసిందని ఇంకా 60 వేల చేప పిల్లలను పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల కోసం మెట్‌పల్లి మండల పరిధిలో ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, గతంలో డివిజన్ లో మత్స్య కార్మిక శాఖ కార్యాలయం ఉండేదని దానిని తొలగించడం జరిగిందని మత్స్య శాఖ కార్యాలయాన్ని తిరిగి డివిజన్ లో ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మత్స్యశాఖ జిల్లా అధికారి విజయ, డి సి ఎఫ్ ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ మోహన్, మత్స్య కార్మిక శాఖ పట్టణ అధ్యక్షుడు పర్రే శంకర్, పర్మి నర్సయ్య, ఆర్మూర్ రంజిత్, పారిపెల్లి కిషన్, కుడుముల సాయన్న, కౌన్సిలర్లు ఒజ్జల బుచ్చిరెడ్డి, బంగారుకాళ్ళ కిషోర్, కొమిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం నిలిపివేసి స్థలం స్వాధీనం చేసుకోవాలని

# బీజేపీ నాయకుల వినతి

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని స్వయంభు హనుమాన్ దేవాలయం వద్ద 20 వ వార్డులో ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులను నిలిపి వేసి బఫర్ జోన్ లో ఉన్న భూమిని స్వాధీనం చేసుకోవాలని. బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ మోహన్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలాల రాజేష్ అనే వ్యక్తి స్వయంభు హనుమాన్ దేవాలయం ముందు ఒక పక్క ముప్పై ఫీట్లు, మరో ప్రక్క 45 ఫీట్ల రోడ్డును ఆక్రమించడమే కాకుండా సరస్వతి శిశు మందిర్ పాఠశాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నాడని. ఈ స్థలం బఫర్ జోన్ లో ఉన్నాదని ఈ నిర్మాణం ప్రారంభం ముందే పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారికి, మున్సిపల్ కమిషనర్ కు కాలని వాసులు తెలియజేసారని అయినప్పటికీ నిర్మాణ పనులు నిలిపివేయలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు నిలిపివేసి బఫర్ జోన్ లో ఉన్న స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వినతి పత్రం లో కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బొడ్ల నగేష్, బీజేవైఎం పట్టణ కన్వీనర్ సుంకేట విజయ్, బొడ్ల నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ చట్టం ఉల్లంఘన

**- బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వ, మై విలేజ్ షో సభ్యుడు రాజు పై కేసు నమోదు**

**- రూ 25000 జరిమాన విధింపు**

**సూర్య జగిత్యాల**





వన్య ప్రాణుల సంరక్షణ చట్టం ఉల్లంగిం చారని ఓ ఎన్ జి వో సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వ, మై విలేజ్ షో సభ్యుడు రాజులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేశారు. జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మా రావు తెలిపిన వివరాల ప్రకారం 20 మే, 2022 లో చిలక పంచాంగం అనే అంశంపై కామెడీ షో చిత్రీకరించి యూ ట్యూబ్ లో అప్ లోడ్ చేశారు. అయితే ఇందులో చిలకను బంధించి 1972 వణ్య ప్రాణుల సంరక్షణ చట్టం ఉల్లంఘించారని హైదరాబాద్ కు చెందిన వైల్డ్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎదులాపురం గౌతమ్ ఫారెస్ట్ హెడ్ ఆఫీస్ లో ఫిర్యాదు చేశాడు. ఇతని ఫిర్యాదుపై విచారణ జరపాలని హెడ్ ఆఫీస్ నుండి అందిన ఆదేశాల మేరకు జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మారావు గంగవ్వ, రాజుల స్వగ్రామం మల్యాల మండలం లంబాడి పల్లికి మంగళవారం వెళ్లి విచారణ చేపట్టారు. గంగవ్వ బిగ్ బాస్ షో లో ఉండగా మై విలేజ్ షో సభ్యుడు రాజు ను విచారించారు. తాము తెలియక చేసిన తప్పును మొదటిసారిగా భావించి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని రాజు అధికారులకు రాతపూర్వకంగా తెలిపాడు. వణ్య ప్రాణుల సంరక్షణ చట్టం లోని నిబంధనల ప్రకారం గంగవ్వ, రాజులకు రూ 25000 జరిమానా విధించినట్టు ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మారావు తెలిపారు. వీరు మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు శిక్ష విదించే అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.

# వర్షాలకు చెడిపోయిన రోడ్లను వెంటనే బాగు చేయాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణ,మండలంలోని రోడ్లు,బ్రిడ్జిలు చెడిపోయాయని, అలా చెడిపోయిన రోడ్లను బాగుచేయాలని తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ బుధవారం తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల కల్లూరు బ్రిడ్జి ప్రతిసారి మునిగి పోతుందని, నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అలాగే సంగేమ్, యాకీన్పూర్ బ్రిడ్జి లను కూడా నిర్మాణం పూర్తి చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. అర్హత ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతర్ల విజయ్,మోహన్,బాలే మారుతి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 24 అక్టోబర్ 2024


# కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా గ్యార్మీ (జెండా) పండుగ

**-ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గ్యార్మీ పండగ వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తి



శ్రద్దలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన సన్మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమ, కరుణ, దయ కలిగి ఉండాలని అన్నారు. ఐకమత్యానికి ఈ పండుగ నిదర్శనమని వివరించారు. అనంతరం పట్టణంలోని ఫైవింక్లయిన్ మదర్సా లో ఉండే పిల్లలకు సిపి నూతన వస్త్రాలు బహూకరించి, తానే స్వయంగా భోజనం అందించారు. ఇంకా ఈ కార్యక్రమం లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్ తోపాటు పలువురు ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ఎమ్మెల్యే ధ్యేయం

**- వెన్నంపల్లి రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ 7 కోట్లు. - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనిచేస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామ పరిధిలో రెండు వరసల రహదారి రింగ్ రోడ్డు నిర్మాణానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూపాయలు ఏడు కోట్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వరసల రహదారికి రూపాయలు ఏడు కోట్లు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు గ్రామస్తులు, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ



ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్నారన్నారు.గ్రామాల్లో అంతర్గత రోడ్లు ,బిటి రోడ్లు, రెండు వరుసల రహదారులు మంజూరు చేసి వాటి నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. విజ్ఞన్నను ఎన్నికల సమయంలో వెన్నంపల్లి గ్రామస్తులు రెండు వరుసుల రింగ్ రోడ్డు కావాలని కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి గ్రామానికి రింగ్ రోడ్డు నిర్మాణానికి రూపాయలు ఏడు కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. వెన్నంపల్లి దగ్గర్లో ఉన్న పాండవలంక జలపాతానికి త్వరలోనే ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో రహదారి నిర్మించుకుంటు న్నామన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుం టామని గ్రామస్తులు పేర్కొన్నారు. అడగగానే గ్రామానికి రింగ్ రోడ్డు మంజూరు చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ను వెన్నంపల్లి గ్రామస్తులు శాలువాతో సల్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయ కులు కలవేన రమేష్, పనాస మల్లయ్య, వెల్తూరి రమేష్, కారుకూరి శంకరయ్య. బిసగోని తిరుపతి, ఉప్పుల శ్రావణ్ కుమార్, మదాసి సతీష్, శివరామకృష్ణ, ఈర్ల ప్రవీణ్, రాజయ్య, రాజు, సమ్మి రెడ్డి ,బీసగొని రమేష్, విజేందర్, దేవేందర్, రాజ్ కుమార్, సమ్మయ్య ,సతీష్ మొగిలి, నవీన్ గ్రామస్థులు నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి**

**సూర్య - సుల్తానాబాద్**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగో లులో కటింగ్ లేకుండా చూస్తానని, గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగో ళ్లలో ఇష్టానుసారంగా కటింగ్ చేసి రైతులను మోసం చేశారని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం కటింగ్ అనే పదానికే తావు ఇవ్వనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న రకాలకు క్వింటాలకు ఐదు వందల రూపాయల బోనస్ ను తప్పకుండా చెల్లిస్తుందని, బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతులను కావాలని అపోహలు సృష్టిస్తున్నారని, వచ్చే యాసంగి నుండి క్వింటాలుకు 7 వేల ఐదు వందల రైతు భరోసా చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, మార్కెట్ కార్యదర్శి మనోహర్ పలువురు కాంగ్రెస్ నాయకులు, సింగల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా ప్రొద్దుతిరుగుడు విత్తనాలు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



యాసంగి లో ఉచితంగా ప్రొద్దుతిరుగుడు సాగు చేసే రైతులకు విత్తనాలు అందజేయడం జరుగుతుందని కమాన్పూర్ మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యత – నూనెగింజల పంటలను పండించడం వల్ల కలిగే లాభాల గురించి తెలిపారు. నూనెకు ఉన్న డిమాండ్ అనుగుణంగా ప్రభుత్వం క్వింటాల్ కి రూ.7250/- మద్దతు ధర ఇస్తుందని అన్నారు. నూనె గింజ పంటైన ప్రొద్దుతిరుగుడు విత్తనాలు – కేంద్ర నూనె గింజల మిషన్ పథకంలో భాగంగా –నూతన హైబ్రిడ్ రకాల గురించి తెలిపారు. టిల్వాన్ టెక్ సన్ష్ ఒక రకం,(ఈ రకం అధిక దిగుబడి , అధిక నూనెను కలిగి ఉంటుంది , వానాకాలం –యాసంగి రెండు కాలాలకు సాగు అనుకూల మరియు బూజు తెగులును తట్టుకుంటుంది ) ప్రొద్దుతిరుగుడు పంట సాగుకు –ఎకరానికి 2 కిలోల విత్తనం సరిపోతుందని అన్నారు. నీరు నిల్వ ఉండని ఎర్ర చల్కా, ఇసుక, రేగడి మరియు ఒండ్రు నేలలు ఈ పంట సాగుకు శ్రేష్ఠమైనవి తెలిపారు. వర్షాధారంగా పండించేందుకు బరువైన నల్లరేగడి నేలలు, నీటి వసతి ఉన్న నేలలు అనుకూలమైనవని తెలిపారు. ప్రొద్దుతిరుగుడు ఏక పంటగా లేదా ఆయిల్ పామ్ ంప్రొద్దుతిరుగుడు 1:2, కందింప్రొద్దుతిరుగుడు 1:2 నిష్పత్తిలో ఖరీఫ్ లో సాగు చేయొచ్చునని తెలిపారు. అధిక సమాచారం కోసం రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను సర్వాయి పాపన్న గీత కార్మిక గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పదవీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు గౌడ్, నాయకులు సింగం సత్తయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పడాల కొమురయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, పాలకుర్తి మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ గౌడ్, పొన్నం సత్తయ్య గౌడ్, పడాల వెంకటేశం గౌడ్, సుద్దాల సతీష్ గౌడ్, ఎరుకొండ చంద్రయ్య గౌడ్, కిరణ్ గౌడ్, బాలసాని అంజయ్య గౌడ్, సింగం కిరణ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి'తో ఆర్థిక ప్రగతి

**సూర్య మంథని**

ఇందిరా మహిళా శక్తి టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్, కంప్యూటర్ ఎంబ్రాయిడరినీ మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా %ాం+% బ్యాంకు లింకేజీ ద్వారా 15 లక్షల రూపాయలు ఉమామహేశ్వర సంఘం ఆధ్వర్యంలో మంజూరైన, మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో సిరి ఏరియా లెవెల్ ఫెడరేషన్ సభ్యురాలు పెసరి లలిత ఇండివిజువల్ యూనిట్ కింద ఏర్పాటు చేసిన టైలరింగ్ %డ% మ్యాచింగ్ సెంటర్%డ% కంప్యూటర్ ఎంబ్రాయిడరి ని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ ప్రారంభించి,. మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని రకాల చర్యలు తీసుకుం టున్నారని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగిరి మండలం లోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలో స్కావెంజర్ ఏర్పాటు చేసుకున్నారా! లేదా! అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. మన ఊరు–మన బడి కార్యక్రమం క్రింద నిర్మించిన డైనింగ్ హాల్ వినియోగించకపోవడం గమనించిన కలెక్టర్ దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ లో ఫ్యాన్, విద్యుత్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ ఎల్.మేరీ, మల్క రాంకిషన్ రావు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## భగవద్గీత పుస్తకాల పంపిణీ

**సూర్య ధర్మారం**



పవిత్రమైన భగవద్గీత ప్రతి ఇంటిలో ఉంటే భగవంతుడు ఉన్నట్టేఅని భావించి కొలు ముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవద్గీత బుక్కులు పంపిణీ చేసారు.పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల న్యూ కొత్తపల్లి గ్రామంలో భగవద్గీత బుక్కులను కొలుముల దామోదర్ యాదవ్ %చీ=×% కెనడా గ సౌజన్యంతో బుధవారం నాడు న్యూ కొత్తపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కమాన్ వద్ద, భవద్గీత పారాయణం చేసి అక్కడికి వచ్చిన భక్తులకు, ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు పంపిణీ చేయడం జరిగింది, నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవద్గీత చదివే అలవాటు చేసుకో వాలని అయన సూచించారు ఈ కార్యక్రమంలో నందల మల్లేశం, తాళ్ళ తిరుపతి, ఉత్తర్ల నర్సయ్య, ఉత్తర్ల రవి, రాజయ్య,రాజారావు రాయమల్లు,ఆగిడి సతీష్, రాగుల సతీష్,జూపాక చిన్న నరసయ్య, ముదిరాజ్ కుల సంఘ అధ్య క్షుడు మల్లయ్య,ఉప్పుట్ల భీమలింగు,కరుణాకర్,నల్లల శంకరయ్య ముద్దం మల్లయ్య రాజేశం సత్తయ్య కరుణాకర్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### - కాంగ్రెస్ నాయకులు ఎంపిపి రంగు వెంకటేశం గౌడ్, వకులాభరణం శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం వట్టేములలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల నాయకులు మాజీ ఎంపిపి రంగు వెంకటేశం గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిచిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి, రైతులకు అండగా నిలిచే బాధ్యత తీసుకున్నామని తెలిపారు. ఆనాటి నుండి ఈనాటి వరకు రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతుల సమస్యలపై, వారి కష్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న వ్యక్తి అన్నారు. కురిసిన అకాల



వర్షానికి ధాన్యం తడిసిందని వారికి తెలియగానే వెంటనే మీరు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలని, వారిలో ధైర్యం నింపాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వండని చెప్పగానే వారి ఆదేశాల మేరకు వెంటనే రావడం జరిగిందన్నారు. కేవలం వట్టేములలోనే కాదు నియోజకవర్గంలో ఎక్కడ తడిసిన ధాన్యం ఉన్న దానిని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తడిసిన ధాన్యానికి చిల్లి గవ్వ కూడా రైతులకు నష్ట పరిహారం అందివ్వలేదన్నారు. అలాంటి నాయకులు నేడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని, కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. తడిచిన ధాన్యంతో పాటు పండించిన ప్రతి ధాన్యపు గింజను చివరి గింజ వరకు మద్దతు ధర ఇచ్చి కొనుగులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె శంకర్, నాయకులు పొన్నం సత్యం, షోషల్ మీడియా గుడిసె రాజేంద్ర ప్రసాద్, ఎమిరెడ్డి నరసింహ రెడ్డి, తిరుపతి రెడ్డి, లింగ రెడ్డి, కొట్టె గంగసాగర్, భుంరెడ్డి, రంగు అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మండల ఇన్చార్జి తాసిల్దార్ మారుతి రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ ,చంద్రమౌళి, జోగుల మంజుల, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్ తుడుము రవీందర్ , పార్టీ కార్యకర్తలతో ఐకెపి సెంటర్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది దళారులకు అన్ని మోసపోవద్దని అన్నారు.కనీస మద్దతు ధర కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఏపీఎం నరసయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశరాజు కుమార్, జోగుల కాంతయ్య ,పాటి దినకర్, కిసాన్ సేల్ అధ్యక్షుడు రాజు, మదన్ లాల్ నాయక్ ,మాజీ ఉపసర్పంచ్ రవి ,మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మండపల్లి రవి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు

### - కళాశాల ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి

**సూర్య గంభీరావుపేట**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. విజయలక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను వినియోగించుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని , విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినిలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. షీ టీం బృందం విద్యార్థిని విద్యార్థులకు షీ టీం యొక్క విధివిధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ షీ టీం ఏఎస్ఐ ప్రమీల ఎన్ఎస్-ఎస్ పిఓపి ధర్మపురి ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు శ్రవణ్ కుమార్ వాణి ఆది విష్ణు బిక్షమయ్య శ్రీనివాస్ మనోహర్ మహేష్ కృష్ణ ప్రసాద్ శైలజ దీపిక భార్గవి శ్రీనివాస్ మహేష్ రాములు, జగన్నాథం నజాముద్దీన్ కవిత జ్యోతి రవి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు లేక అన్నదాతల అవస్థలు

**సూర్య కోనరావుపేట**



అరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడంతో ఆవేదన చెందుతు న్నారు. ఖరీఫ్ ధాన్యాన్ని రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేసామంటూ రాష్ట్రప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఇంతవరకు బాగానే ఉంది. ప్రారంభించిన కేంద్రా ల్లో కొనుగోళ్లు జరగక రైతులు గగ్గోలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో సొసైటీ, ఐకేపీ, ఆధ్వర్యంలో ఇప్పటికే 20కేంద్రాలను ప్రారంభించారు. మండలానికి చెందిన పలువురు రైతులు ఎంతో ఆశతో తమ ధాన్యాన్ని అమ్ముకొనేందుకు ఆయా కేంద్రాలకు పక్షంరోజుల క్రితం నుంచి తరలించి రాశులుగా పోసి ఆరబెట్టి సిద్ధం చేశారు. కానీ కాంటాలు జరగక కొనుగోళ్లు జరగని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ధాన్యాన్ని 15 రోజులనుండి కుప్పలుకుప్పలుగా పోసి రైతులు ఆరబెట్టారు.అడపా దడపా వచ్చే అకాల వర్షంతో ధాన్యం తడవకుండా అన్నదాతల ,అవస్థలు పడుతు న్నారు.అరకొర వసతులతో ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద ప్లాస్టిక్ కవర్లు కప్పి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నా కాంటాలు జరగడం లేదు.రైతులు అవస్థాలు పడలేక 1850 నుండి 1900 రూపాయలకు దళారులకు అమ్ముతున్నారు. మండల కేంద్రంలో ఐకేపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన కూడా ధాన్యం కొనుగోళ్లు జరగని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## పిచ్చికుక్క స్వైరవిహారం

### - ప్రైమరీ స్కూల్లో విద్యార్థితో ఇద్దరిపై దాడి

### - ముగ్గురికి తీవ్ర గాయాలు

**సూర్య కోనరావుపేట**





కోనరావుపేట మండల కేంద్రంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ముగ్గురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో ఇంటర్వెల్ సమయంలో బయటకు వచ్చిన రాహుల్ అనే విద్యార్థిపై దాడి చేసి గాయపరిచింది. అదే కుక్క ఇంటికి వెళ్లి భోజనం చేసి వస్తున్న స్కూల్ స్కావేంజర్ బొల్లె రాజయ్య కాలిపై దాడి చేసి కరిచింది. అలాగే గ్రామంలో మరో రవళి అనే చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. తీవ్రంగా గాయపడ్డ ముగ్గురిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ తరలించారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువైందని, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవిస్తున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## ప్రమాదంగా మారిన రోడ్డుపై వరికుప్పలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రోడ్లపై వరి ధాన్య కుప్పలు పోయడంతో ఒకే వైపు వాహనాల రాకపోకలు తాగడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కారు బోర్ల పడ్డ సంఘటన మున్సిపల్ పరిధిలోని రగుదు బైపాస్ వద్ద చోటుచేసు కుంది. వెంకటాపూర్ నుండి ఒకే కుటుంబానికి చెందిన 8 మంది వేముల వాడకు వెళ్తుండగా రాగుడు వద్ద వరి ధాన్యం రోడ్డుపై పోయడంతో వాహ నాల రాకపోకలు ఒకే వైపు సాగాయి.దీంతో ఎదురుగా వస్తున్న కారును తప్పించ బోయి అదుపుతప్పి బోర్ల పడ్డ సంఘటనలో 8 మందికి గాయా లయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎదురుగా వస్తున్న కారు లోయలో పడిపోయింది. గాయాలైన వారిలో అలీ,కలీం,జానీ,గౌస్,ఖాసీం, సల్మా,కేసీయాలు ఉన్నారు .వీరిని సిరిసిల్ల ఏరియాస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## జిల్లా బీసీ మహాసభ అధ్యక్షునిగా కూనబోయిన బాలరాజు

**సూర్య. ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి మహా సభ అధ్యక్షులు గా మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు చెందిన కూనబోయిన బాలరాజు ను రాష్ట్ర బీసీ మహాసభ అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్ బుధవారం నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజులలో జిల్లాలోని అన్ని మండలాల బీసీ సంఘాలతో మేధావులతో చర్చించి జిల్లా పూర్తి కమిటీని ఏర్పరచాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీసీ మహాసభ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, జిల్లాలోని అన్ని బిసి కులాల మేధావులతో పెద్దలతో చర్చించి,బీసీ ఐక్యతతో పూర్తి జిల్లా కమిటీని నియమించి బీసీలకు అన్ని రంగాలలో సమాన హక్కులను సాధించేవరకు పోరాటం చేస్తామని తెలిపారు. బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన బాలరాజుకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఈనెల 25 న చలో సిడియంఎ ముట్టడిని జయప్రదం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి యు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25 న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ నెలకి 26 వేల వేతనాన్ని అమలుపరుస్తూ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 25న చలో హైదరాబాద్ సిడిఎంఏ ముట్టడి కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,రెండో పిఆర్సిలో కనీస వేతనం 26,000 రూపాయలతో పాటు కేటగిరీలవారిగా ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వాలే కార్మికులకు డిఎను, మున్సిపాలిటీలలో ఎనిమిది గంటల పని విధానంను అమలు చేయాలని కోరారు.సిరిసిల్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ పెండింగులను,పిఆర్సి ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలని,కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరాజు,భారతమ్మ, మమత, పుష్ప,శ్రీనివాస్,మోహన్,ఉమ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి తాసిల్దారుగా నారాయణరెడ్డి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి తాసిల్దారుగా కాలే నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ పుష్పలతను జిల్లా కలెక్టర్ బదిలీ చేయగా, మహబూబాబాద్ నుంచి జిల్లాకు కేటాయించిన నారాయణరెడ్డిని బోయిన్పల్లి తాసిల్దార్ గా నియమించారు. రెవెన్యూ సిబ్బంది,పలువురు ప్రజప్రతినిధులు నూతన తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు భరోసా ఇచ్చి, రుణ మాఫీ చేసి రైతులను ఆదుకోండి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని బిజెపి పార్టీ కార్యాలయం లో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మండల బిజెపి అద్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రైతులకు రైతు భరోసా ను ఇప్పటి వరకు ఇవ్వలేదు అని అన్నారు.రెట్కతులు పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారు అని తెలిపారు. గతంలో ఇచ్చిన రైతు బందు బదులు గా రైతు భరోసా రూపంలో ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదు అని వెంటనే రైతులకు రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మండలం లో అనేక మంది రైతులకు రుణ మాఫీ కాలేదు అని రుణ మాఫీ కాని రైతులు ఇబ్బంది పడుతు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు అని రుణ మాఫీ కాని రైతులను పట్టించుకునే నాథుడే లేరు అని అన్నారు.మండలం లోని రైతు వేదిక లలో పార్టీలకు అతీతంగా రైతులతో కలిసి రుణ మాఫీ మీదా సమావేశం ఏర్పాటు చేయాలని అప్పుడు రైతుల ఆవేదన తెలుస్తుంది అని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే చెప్పుడు మాటలు వినకూడదు అని కొంత మంది ఎమ్మెల్యే అనుచరులుగా నాయకులు గా చెప్పుకుంటూ అజమాయిషీ



చేస్తున్న వారు వాళ్ల గ్రామాలలో వ్యక్తిగత కారణాల వల్ల కొంత మందితో విభేదాలు ఉండటం తో వారి పైన తప్పుడు సమాచారంను ఎమ్మెల్యే కు చెప్పి ఎమ్మెల్యే ను తప్పు దారి పట్టిస్తున్నారు అని ఇలాంటి వాళ్లతో జాగ్రత్త గా ఉండాలి అని చెప్పారు.అధికారులను అవమానించకూడదు మండలంలో మంచిగా పని చేసే అధికారులను బదిలీ చేస్తున్నారు.మండల మెజిస్ట్రేట్ అధికారి అయిన తహసీల్దార్‌ను, మండల వ్యవసాయ అధికారిణి, ఎఈవోలను నిల్చోబెట్టి మాట్లాడటం సరియైన విధానం కాదు అన్నారు. బిజెపి కార్యకర్తలను బెదిరిస్తున్నారు అని చెప్పారు ఇది సరియైన పద్ధతి కాదు అని అన్నారు బిజెపి కార్యకర్తల జోలికి వస్తె ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు అని తెలిపారు. బిజెపి కార్యకర్తలు బెదిరింపులకు భయపడరు బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు బిజెపి పార్టీ ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు అని అన్నారు.మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి నరసింహ రెడ్డి మాట్లాడుతూ కొడిమ్యాల పంపు హౌస్ వద్ద ఉన్న ప్యాక్ సెంటర్‌ను కొంత మంది ఎమ్మెల్యే అనుచరులం అంటు మా కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నది మా ఎమ్మెల్యే ఉన్నారు అని కబ్జా చేస్తున్నారు అని అన్నారు. ఇది గతంలో స్థానిక రైతులు అందరు కలిసి తల ఇంత స్వంత డబ్బులు పోగు చేసి చదును చేసుకున్నారు అని తెలిపారు. ఈ భూమి నీ వాడుకుంటున్న వారి నుండి రక్షించి ప్యాక్ సెంటర్ కు పూర్తి స్థాయిలో అప్పజెప్పి స్థానిక రైతులను ఆదుకోవాలని చెప్పారు. కొడిమ్యాల నుండి నాచుపల్లి వెళ్ళే దారిలో ఉన్న బ్రిడ్జి పనులు మధ్యలో ఆగిపోయి స్థానిక ప్రజలు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు దీనిని వెంటనే పూర్తి చేయాలని బిజెపి నీ విమర్శించడం మానుకొని అభివృద్ది పై దృష్టి పెట్టాలని కోరారు. ఇన్ని రోజులు అభివృదీ కోసం మీకు సమయం ఇవ్వాలని ఇప్పటి వరకు వేట్ చేస్తున్నం అని అందుకే రాజకీయ విమర్శలు చేయలేదు కానీ బిజెపి పార్టీనీ విమర్శిస్తే ఊరుకు నేది లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, బిజెపి మండల సీనియర్ నాయకులు ఏలేటి నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అంకం పద్మ,బండ నరసింహ రెడ్డి, రాంచందర్ రావు, మచ్చ రాజు, కంచర్ల అఖిల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల**

ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాల సిబ్బందికి మండల ఐకేపీ కార్యాలయంలో మార్కెటింగ్ టాబ్ ఎంట్రీ,ఐరిస్ వాడకంపై బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ట్రైనర్ రాంరాజ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ప్రతి రైతు నుండి ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్,పట్టా పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను తీసుకొని రిజిస్టర్ లో పేరు నమోదు చేసుకోవాలని దాని ద్వారా ధాన్యం ఎంత వచ్చింది, ట్యాబ్ లో సరిగా ధాన్యం వివరాలు,గన్ని సంచులు, కొనుగోళ్ళు తదితర వివరాలు నమోదు చేయడానికి ఆస్కారం ఉటుందన్నారు. ఈసారి మోదటి సరిగా ఐరిస్ విధానంలో రైతుల ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అంటే కేంద్రంలో మొదట రైతు ఇచ్చిన ఆధార్




కార్డు ఆధారంగా అమ్మకం అయ్యాక చెల్లింపు నమోదు సమయంలో సంబంధిత రైతు కళ్ళను ఐరిస్ పద్ధతిలో నమోదు చేసిన తర్వాత ధాన్యం డబ్బులు వారి ఖాతాకు చెల్లింపు లు చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి సిబ్బంది జాగ్రత్తగా నమోదు చేయాలని,ఇందుకోసం సిబ్బంది కేంద్రంలో రైతులకు అవగాహన రెగ్యులర్‌గా కల్పించాలని అన్నారు. అలాగే ప్రతి వానకాలం సీజన్‌లో ప్రతి కేంద్రంకి సంబంధించి సివిల్ సప్లయ్ సైట్ లో 16 రకాల వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని అలా చేసినప్పుడే అట్టి కేంద్రానికి లాగిన్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఏపీఎం వి.గంగాధర్ మాట్లాడుతూ రూరల్ మండలం లో 17,అర్బన్ మండలంలో 05 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు ప్రక్రియ చేయాలని,సంబంధిత సిబ్బంది తమ పరిధిలో గల కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయలని తెలిపారు. సిసిలు బి.రవీందర్, పి.విద్యాసాగర్, బి.మరియా, పి.గంగారాం, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్, వి.ఓ.ఏ.లు,బి.కె.లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే పట్టణం పరిశుభ్రం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రజల సహకారం తోనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో బుధవారం జగిత్యాల పురపాలక సంఘనికి చెందిన తొమ్మిది నూతన స్వచ్ఛ ఆటో లను అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో జగిత్యాల మున్సిపల్‌పై ఒత్తిడి, పని భారం పెరిగిందన్నారు.ప్రజలు సరైన పద్ధతిలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జగిత్యాల పట్టణం నిలక్ష్యానికి గురైంది, సరైన మాస్టర్ ప్లాన్ లేదు అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిదులు పట్టణాన్ని పరిశుభ్రం గా పచ్చదనం గా ఉండేలా చూడాలని కోరారు. నూతన నిర్మాణాలు నిబంధనలకు లోబడి చేపట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ చిరంజీవి, డిఈ యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన బక్కూరి ఫౌండేషన్ చైర్మెన్

**సూర్య మేడిపల్లి / బీమారం**



అయోధ్య గ్రామానికి చెందిన పుష్ప అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలుపటంతో బందువుల ద్వారా విషయం తెలుసుకొన్న బక్కూరి ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ గురువారం రోజు పేషెంట్ కు అవసరమైన రక్తం ఇచ్చి పేషెంట్ ప్రాణాపాయం నుండి ఆదుకొన్నాడు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన పేషెంట్ ఆరోగ్యం బాగుపడుతుందని,రక్తదానం చేసిన వ్యక్తి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు.నరేష్‌ను పేషెంట్ బందువులు, హాస్పిటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి సంబంధించిన 10,92,500/- పది లక్షల తొంభై రెండువేళ ఐదువందల రూపాయల విలువగల 42 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, దాడిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, ఫ ఈమ్, అన్వర్, వార్డుకు సంబంధించిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం లో పంచాయతీరాజ్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధి రోడ్ల నిర్మాణానికి కావలసిన ఆర్థిక అంచనాలు వేయాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో మంజూరైన అంతర్గత రహదారులు వంతెనల పనులు పనులను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజల రోగాల బారిన పడుతున్నారని పారిశుద్ధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఎక్కడి చుసిన పారిశుద్ధ్యం తొండవిస్తున్నాయని ఎమ్మెల్యే ఎంపీడీవోలను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ, ఇబ్రహీంపట్నం ఎంపీడీవొ చంద్రశేఖర్, మల్లాపూర్ ఎంపీడీవో జగదీష్, మెట్‌పల్లి డిఇ రాంరెడ్డి, కోరుట్ల, సత్యనారాయణ, ఎంపీవోలు, పంచాయతీరాజ్ మరియు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను సందర్శించండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్లలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించండటూ రాజన్న సిరిసిల్ల డీఈఓకు బిఆర్ఎస్ విరాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ వినతి పత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి తగిన సూచనలు అవసరమైన చర్యలు తీసుకోవలని, అదేవిధంగా ప్రయివేట్ పాఠశాలలు సెలవు రోజుల్లో స్పెషల్ క్లాసుల పేరిట అదనపు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నారని అట్టి పాఠశాలల పై చర్యలు తీసుకోవలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, గడదాస్ మహేష్,వెంకటేష్, ముద్దం అనిల్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పై సాంస్కృతిక కళాకారుల ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ప్రజలకు పాటలతో అలరించారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# జాతీయ బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడుగా ఎక్కలదేవి జలంధర్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల జాతీయ బిసి యువజన సంఘం కార్యవర్గాన్ని నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ బుధవారం తెలిపారు. బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగా మల్కాపేట గ్రామానికి చెందిన ఎక్కల దేవి జలంధర్, ఉపాధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన అబ్బసాని సందీప్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మపల్లి గ్రామానికి చెందిన నాగండ్ల మధు, కార్యదర్శిగా వట్టిమల్ల గ్రామానికి చెందిన వడ్డేపల్లి మధు సంయుక్త కార్యదర్శిగా మానుక సంజీవ్ కోశాధికారిగా వంగల భూమేష్,అన్న బోయిన అభిషేక్‌లను కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో మాదిగల సత్తాను చాటుదాం

## - మందకృష్ణ మాదిగ కృతజ్ఞత సభలో వక్తల పిలుపు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వర్గీకరణ కోసం ఎనలేని కృషిచేసిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సిరిసిల్లాలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు కత్తెర దేవదాస్ అధ్యక్షతన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవసభను సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి మాదిగ మాదిగ ఉపకులాలు హాజరుకాగా మొదట అంబేద్కర్ చౌరస్తా నుండి నూతన చౌరస్తా పెద్ద బజార్ గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు వక్తలు వారి అభిప్రాయాన్ని వెల్లడించారు. 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన గొప్ప వ్యక్తి అని






కొనియాడారు. మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలందరూ సమిష్టిగా ఐక్యతతో ముందుకు సాగాలని రానున్న స్థానిక సంస్థలు మాదిగల సత్తాను చాటాలన్నారు. మనమంతా ఏకమైతే ఈ జిల్లాలో జరిగే నియోజకవర్గాల విభజనలో రెండు స్థానాలను మాదిగలే కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మన ఓట్లు మనం వేసుకుంటే మనమే పార్లమెంటుకు, అసెంబ్లీలకు వెళ్ళవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాదిగల పోరాటం అమోఘమైనదని, జిల్లా ఉద్యమంలో మాదిగలతోనే సాధ్యమైందని అన్నారు. పది సంవత్సరాలుగా ఇలాంటి సమావేశాలు నిర్వహించకుండా అప్పటి పాలకవర్గం ఇబ్బందాలకు గురిచేసిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న తరుణంలో మనమంతా స్వేచ్ఛగా మన హక్కుల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మాదిగలంతా ఏకతాటిపై ఉండి స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో కూడా అడుగు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక కన్వీనర్ కత్తెర దేవదాసు, బొడ్డు రాములు, ఆవునూరి ప్రభాకర్, తాళ్లపల్లి ప్రభాకర్, ఆవునూరి వెంకట రాములు, గుండేడి రాజు, దమ్మ ఆనంద్, దయ్యాల నారాయణ, ఎడ్ల నరేష్, కొంకటి శేఖర్, ఎట్ల సురేష్ నేతునూరి లక్ష్మణ్, గడ్డం కిరణ్, గుండా థామస్ ఎలగందుల బిక్షపతి, వట్లూరి తిరుపతి, నారాయణ, అంకని భాను పాల్గొన్నారు.

# 102 వాహనం బాలింతలకు వరం

**సూర్య వేములవాడ**



అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో అనే నిదాదంతో ప్రారంభించినటువంటి 102 వాహనం బాలింతల పాలిట వరంల కల్పించిన గత ప్రభుత్వం. బాలింతలు ఎంతోమంది రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. 102 వాహనంలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సేవ చేస్తూ బాలింతలను ప్రతిరోజు వారి వారి గ్రామాలకు వెళ్లి తీసుకొని వచ్చి హాస్పిటల్లో చెకప్ చేపిచ్చి మళ్ళీ తిరిగి వారి గమ్యాలకు చేరుస్తు 102 బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకి వరంలా సమకూర్చిన 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను వారి ఇంటికి తీసుకెళ్లడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి డబ్బులు పెట్టుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగించుకొంటున్నారు. గర్భం దాల్చిన మొదటి నెల నుండి వారి గ్రామాలలో ఉన్నటువంటి ఆశ కార్యకర్తల ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి రక్త పరీక్షలు చెకప్ లు చేపించి మరియు వారి వారి గ్రామాలలో వదిలిపెట్టడం జరుగుతుంది. ఇంకా ఎక్కువగా 102 సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్లు కోరుతున్నారు. ఈ సందర్భంగా పైలెట్ రాజశేఖర్‌ను డాక్టర్లు అభినందిస్తున్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**





వీర్నపల్లి మండలం నూతన టిఎస్యు టిఎఫ్ కమిటీ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ వీర్నపల్లి మండలం నూతన కమిటీని జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చీకటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కముటం శేఖర్, ఉపాధ్యక్షులుగా కలకుట్ల రవి, మహిళ ఉపాధ్యక్షులుగా బోనాల సుమలత, కోశాధికారిగా కన్నం జనార్ధన్, టీఎస్ యుటిఎఫ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలనకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ మనేని మహేందర్ రావు పాల్గొన్నారు.

# బచ్ పన్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

**సూర్య వేములవాడ**





వేములవాడ పట్టణంలోని బచ్ పన్ హైస్కూల్‌ను బుధవారం మండల విద్యాధికారి బన్నాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌళిక సదుపాయలతో పాటు త్రైమాసిక పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించి, పాఠశాల యాజమాన్యానికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఆకుల శ్రీనివాస్, గుడిసె సంతోషి పాల్గొన్నారు.

# మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభకు తరలిన గ్రామస్తులు

**సూర్య గంభీరావుపేట**



మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభ సిరిసిల్లలో బుధవారం నిర్వహించగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామం నుండి మాదిగ కులస్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ ఏర్పడి 30 సంవత్సరాల ఉద్యమం చేస్తూ ఏస్సి షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు ఆంజనేయులు రంజిత్ నర్సింలు చంద్రం లింగం నర్సింలు ప్రశాంత్ దేవయ్య రాములు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**సూర్య గంభీరావుపేట**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గజ సింగవరం గ్రామాలలో సింగల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. సింగల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజనేయ గౌడ్ కొక్కు రాజం బండ రమేష్ కృష్ణ కాంత్ యాదవ్ ప్రసాదరావు రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పరుశరాములు ఆయా గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు జమేదార్లకు జూనియర్ ఇన్స్పెక్టర్‌లుగా ప్రమోషన్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ముగ్గురు జమేదార్లకు జూనియర్ ఇన్స్పెక్టర్ లుగా ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. మణుగూరులో పని చేస్తున్న రాంబాబును ఎల్లందుకు, మందమర్రిలో పనిచేస్తున్న దులుగుంటి నారాయణ రెడ్డిని భూపాలపల్లికి, ఆర్జీ-2 డివిజన్‌లో పని చేస్తున్న జూపాక సంపత్ విజయ్ కుమార్‌ను మణుగూరు డివిజన్‌కు బదిలీ చేస్తూ ప్రమోషన్లు కల్పించింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. బి యన్ రావు

**సూర్య మల్యాల**



కరీంనగర్-మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉపాధ్యాయులు యువత ఓటరు గా నమోదు చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. బి యన్ రావు కోరారు మల్యాల మండలం నూకపల్లిలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బి యన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమం చేపట్టామని అన్నారు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# చదవాలి.. రాయాలి..నిత్యం సాధన చేయాలి

- సిరిసిల్ల గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆహార పదార్థాల తయారీ, వంట గది తనిఖీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**





విద్యార్థులు నిత్యం తమ పాఠ్యాంశాలను చదువుతూ, రాస్తూ సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం పరీక్ష కోసం విద్యార్థులు చదువుతుండగా, పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు కోసం సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఏ ఏ వంటకాలు తయారు చేస్తున్నారో తనిఖీ చేశారు. కూరగాయలు, పప్పుతో సాంబారు, ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయురాలు శారద తీసుకెళ్లారు. మొత్తం ఎందరు విద్యార్థులు చదువుతున్నారో వివరాలు అడగగా, మొత్తం 807 మంది చదువు తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదుల్లో నిత్యం జరిగే అన్ని పాఠాలకు సంబంధించి నోట్స్ తయారు చేసు కోవాలని సూచించారు. రోజు వాటిని చదవడం రాయడంతో వాటిపై పట్టు సాధిస్తారని పేర్కొన్నారు.

# విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రూప్1 ఉద్యోగాలను భర్తీ చేయడానికి తీసుకొచ్చిన 29 జీవోను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి నాణ్యమైన భోజనం అందించాలని, జిల్లాలో అద్దె భవనాలలో నడుస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలకు సంక్షేమ హాస్టల్, గురుకులాలకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్ నిశంత్, మనిష్, నిరీక్షణ, మిస్బా, అఖిలసౌజన్య, శ్రావణి, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య-కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట గ్రామంలో బుదవారం ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. బెజ్జంకి సాత్విక్ రావుకు రూ:39500, బెజ్జారపు కల్యాణికి రూ:12000, కూన దుర్గవ్వకు రూ:45000ల చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు అబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం చిన్న రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, చిలివేరి రమేశ్, ఏనుగు సంపత్ రెడ్డి, బైర అశోక్, ఏలేటి మారుతి, బత్తిని భూమయ్య ఉన్నారు.

# అత్యవసర సమయంలో చికిత్స కోసం ఎల్ఓసి ఉపయోగపడుతుంది

## - ఎమ్మెల్యే సంజయ్

**సూర్య మెట్‌పల్లి**



అత్యవసర సమయంలో చికిత్స చేయించుకునేందుకు ఎల్ఓసి చెక్కులు ఉపయోగపడతాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మెట్‌పల్లి, కోరుట్ల పట్టణా ల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో మెట్‌పల్లి పట్టణానికి చెందిన మార్గం భూదేవి లక్ష యాభై వేలు, ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బి. సాయికుమార్‌కు రెండు లక్షల రూపాయలు, కోరుట్ల పటణానికి చెందిన పి. నరేష్‌కు 75 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కుల ను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్‌లు, నాయకులు ఉన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## - అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు - ప్రభుత్వ పెద్దలతో కొట్లాడైనా నిధులు తీసుకువస్తా - రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖకు సంబంధించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య తెలంగాణ ప్రభుత్వం నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు వారి అవసరతలను, అక్కర్లను కూడా తీర్చడం జరుగుతుందని వివరించారు. ఎన్నో ఏళ్లుగా రామగుండం ప్రాంత ప్రజలు ఎదురుచూసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తాను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అనుమతి తీసుకొచ్చినప్పటికీ ఇక్కడ ఆ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇక్కడికి తీసుకువచ్చేందుకు కృషి చేసినట్లు వివరించారు. 20 ఏళ్లలో జరగని



అభివృద్ధిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర ప్రభుత్వ పెద్దలు, జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుతం రామగుండం నగరం లో రూ.260 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని చెప్పుకొచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తి లేదని, ప్రభుత్వ పెద్దలతో కొట్లాడైనా నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. రామగుండం పట్టణం తిరిగి పూర్వ వైభవం సంతరించుకోబోతుందని, 800 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ తోపాటు మరిన్ని కొత్త ప్రాజెక్టులను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నట్లు రాజ్ ఠాకూర్ తెలిపారు. తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, చదువుకున్న యువత ఏది నిజం.. ఏది అబద్ధం అనే విషయాలను పూర్తిస్థాయిలో తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు కూడా చెప్పాలని సూచించారు. రుడా ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందని, మంథని, పెద్దపల్లి మున్సిపాలిటీల తోపాటు, ధర్మారం, వెల్గటూర్ మండలాలను కలుపుకుని అతిపెద్ద అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని త్వరలోనే ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు పూర్తిస్థాయిలో ఇక్కడ రిజిస్ట్రేషన్ సేవలను పొందవచ్చునని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్, స్టాంపుల డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఎం.రవీందర్, జిల్లా అదనపు కలెక్టర్ జీవి.శ్యామ్ ప్రసాద్ లాల్, రామగుండం ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ తిరుపతి బానవత్‌తో పాటూ పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - కల్వచర్లలో కార్డెన్ సెర్చ్ - మంథని సీఐ డి.రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ బొల్లంపల్లి రాజు అన్నారు. రామగిరి మండలం లోని కలవచర్ల గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో రామగిరి ఎస్.ఐ పెట్టం.చంద్ర కుమార్, మంథని ఎస్సై డి.రమేష్, ముత్తారం ఎస్.ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామం లోని స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చలాన్లు వేయడం జరిగింది. గ్రామంలోని యువత గంజాయి మరియు మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చెప్పడం జరిగింది. గంజాయి,మత్తు



పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని ఆయన కోరారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి కేసుల్లో ఇరుక్కుని తమ భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు.అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుంచి కాల్స్ కానీ, మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించడం జరిగింది.సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని చెప్పడం జరిగింది. గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించడం జరిగింది మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ కొత్త వినోద్,హెడ్ కానిస్టేబుల్ సాధినేని.రాజు,బొట్ల చేరాలు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించిన మంథని పిఎసిఎస్ చైర్మన్

**సూర్య, మంథని**



ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో నిర్వహించబడే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించినట్లు తెలిపారు. రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ఉండేదుకు గాను ప్రభుత్వం ముందస్తుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రభుత్వ మద్దతు ధరను రైతులకు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు.

### పోటు మల్లారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, చిగురు మామిడి**

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన సందర్భంగా మల్లారెడ్డిని కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్ లు కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాలు కప్పి ఘనంగా సన్మాంచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ సంగంలో ఉన్న అంచెలాంచెలుగా ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాటం సంపత్ రెడ్డి,గట్టు ప్రశాంత్,రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మైత్రి ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడిగా జంజర్ల రమేష్

**సూర్య, మంథని**



మంథని మండల మైత్రి ఆటో యూనియన్ ఓనర్స్, డ్రైవర్ మాజీ అధ్యక్షుడు గడిపెల్లి శ్రీనివాస్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మంథని జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. మైత్రి సంఘం ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ జేఏసీ మండల అధ్యక్షుడిగా జంజర్ల రమేష్‌ను, ఉపాధ్యక్షుడిగా జడల రామును, ప్రధాన కార్యదర్శిగా తుంగల రాజును, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నే గౌస్, కోశాధికారిగా దూడపాక రాజును, అధికార ప్రతినిధిగా గువ్వల పురుషోత్తమును, కార్యదర్శిగా వేల్పుల సాగర్, సహాయ కార్యదర్శిగా తిక్క సాగర్, ముఖ్య సలహాదారుడిగా బడికల శ్యామ్‌ని నియమించినట్లు నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు గడిపెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ లోని వరంగల్ రోడ్ బస్ డిపో క్రాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్గో బస్సు మోటార్ సైకిల్ ఢీకొనగా దానిపై ప్రయాణిస్తున్న హుజురాబాద్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లో పనిచేస్తున్న ప్రశాంత్, నాగరాజు లకు గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ధర్మపీఠం అవార్డులకు దరఖాస్తులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ధర్మపీఠం విశ్వ మానవ వికాస కేంద్రం ఆధ్వర్యంలో డిజిటల్, పత్రిక, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా, యుట్యూబ్ రంగాల్లో విశేష కృషిచేస్తున్న జర్నలిస్టులు, ఎడిటర్లకు అవార్డులు జిల్లాల వారిగా ఇవ్వనున్నట్లు కూచన మల్లయ్య మహర్షి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవీయ కోణంలో ఆలోచింపజేసే సమాజ ప్రయోజనాలే పరమావధిగా వార్త కథనాలు రాసి ప్రచురించిన, సోషల్ మీడియా యూ ట్యూబ్ లో ప్రసారం అయిన కథనాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ధర్మపీఠం అవార్డులను తెలంగాణలోని ముప్పైమూడు జిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి ఫీజు లేదని ఆసక్తి కలవారు వారి వివరాలు 7095026350 వాట్స్ నంబర్ కు పంపించాలని, నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.

### మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన గందె రాధిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద వెంకటేశ్వర సమాఖ్యలోని శ్రీ సాయి సంఘ సభ్యులు గ్రూప్‌గా ఏర్పాటు అయి శ్రీ సాయి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, తొగరు సదానందం, ముక్క రమేష్, కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, కేశిరెడ్డి లావణ్య, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఇంచార్జి టిఎంసి మల్లీశ్వరి, స్త్రీనిధి ఆర్ఎం మదార్, మేనేజర్ అనిల్, సీఎల్ ఆర్పీలు రమ, స్వరూప, ఆర్పీలు, పట్టణ సమాఖ్య ఓబీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

**- మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రభుత్వం 100% సబ్సిడీపై అంద జేస్తున్న 35-40 ఎం ఎం చేప పిల్లలను మత్స్య సహకార సంఘాలకు పంపిణీ చేశారు. మృత్యుకారుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వము ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎస్టిఓ ఇన్చార్జ్ మంజుల తెలిపారు,ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కాజా మొయినుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారిని రమ్యశ్రీ, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరు రాజేశంలు హాజరై సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలోని తొమ్మిది సంఘాలకుగాను దాదాపు 5లక్షల 80వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.సిజినల్ ట్యాంకులకు సంబంధించి ఈ చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. సంఘాలకు ఉచిత చేపలను పంపిణీ చేసినందుకుగాను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మచ్చ కార్లు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు గుల్ల బాలయ్య,చెరుకు సంజీవ్, సభ్యులు గుళ్ళ వెంకటేశం,పిల్లి కొమురయ్య,పిల్లి శ్రీనివాస్,గూళ్ళ బాలయ్య,పిల్లి రమేష్,హనుమల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మృతి చెందిన

## ఉప్పల రవి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్పల రవి (35) అనే వ్యక్తి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుడు రవి కుటుంబానికి దహన సంస్కారాలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గిరవేణ రాజయ్య యాదవ్, కడవెరుగు సంపత్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య, గిరవేన గణేష్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో బలమైన పారిశ్రామిక సంబంధాలు

-సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులకు శిక్షణ, అవగాహన తరగతులు

-నాలుగు రోజుల పాటు హైదరాబాద్ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఫ్యాకల్టీలతో తరగతులు

-సింగరేణి వ్యాప్తంగా పాల్గొంటున్న 30 మంది నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పారిశ్రామిక చట్టాల పైన, పనిచేస్తున్న పరిశ్రమ పైన కార్మిక సంఘాలకు పూర్తి అవగాహన ఉంటే మంచి పారిశ్రామిక సంబంధాలు కొనసాగుతాయని ఇవి కంపెనీని నిర్మాణాత్మక ంగా ముందుకు నడిపించడంలో ఎంతగానో దోహదపడతాయని సింగరేణి జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) మరియు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్.డి.ఎం.సుభాని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ, అవగాహన శిబిరం ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. 135 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఎదుగుదలలో సింగరేణి కార్మిక సంఘాల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. చట్టాల పైన, వివిధ రకాల పాలసీల పైన కార్మిక నాయకులకు అవగాహన ఉంటే వివిధ సమస్యలపై యాజమాన్యంతో సంప్రదించే సమయంలో అది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కార్మిక సంఘాలు, యాజమాన్యం బలంగా ఉన్నప్పుడే సంస్థ మరింత పటిష్టంగా ముందుకు వెళ్లగలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్ మాట్లాడుతూ అనేక మంది కార్మికుల ప్రాణత్యాగం ఫలితంగా సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా దేశానికి సేవలందిస్తూ ఈ స్థాయికి ఎదిగిందన్నారు. కార్మిక సంఘాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ సమైక్యంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వివిధ రకాల చట్టాలపై అవగాహన కలిగించడానికి యాజమాన్యం ఇటువంటి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐ ఎన్ టి యు సి) సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాలను పరిగణనలోకి తీసుకొని ప్రోత్సహిస్తే పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయన్నారు. సింగరేణి సంస్థ ప్రగతి పథంలో పురోగమించాలంటే కార్మిక సంఘాలు, యాజమాన్యం ఎటువంటి విభేదాలు లేకుండా కలిసి పని చేయాల్సి ఉంటుందని, ఈ తరహా శిక్షణ తరగతులు యువ నాయకులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్), పారిశ్రామిక సంబంధాలు కవిత నాయుడు మాట్లాడుతూ గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల తర్వాత, గత సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన సంఘాలకు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగిందని, కార్మిక సంఘాల నాయకులకు ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు మంచి విజ్ఞానాన్ని అందిస్తాయని, కార్మిక శ్రేయస్సు, కంపెనీ అభివృద్ధి దృష్ట్యా ఇవి ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, దానికి కార్మిక సంఘాల తోడ్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. కార్మిక నాయకులకు అన్ని



విషయాల పైన సమగ్ర అవగాహన కలిగించడం కోసమే ఈ తరగతులు నిర్వహిస్తున్నారని, ఇవి నిత్యజీవితంలో సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలకు చెందిన మొత్తం 30 మంది ప్రతినిధులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారు. సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర, జె బి సి సి ఐ మరియు సింగరేణి చట్టాలపై అవగాహన, వివిధ రకాల లేబర్ పాలసీలు, అనుభవాలు, రక్షణ చర్యల్లో కార్మిక సంఘాల పాత్ర వంటి అనేక విషయాలపై నాలుగు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాతో పాటు పలు ప్రముఖ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు, మైనింగ్ మేధావులు పై అంశాల పైన ప్రత్యేక అవగాహన తరగతులు తీసుకోబోతున్నారు. ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కోర్సు డైరెక్టర్ కె.జె.అమర్నాథ్, సింగరేణి ఏజీఎం లక్ష్మీనారాయణ, డీజీఎం లు అజయ్ కుమార్, రాజగోపాల్, పాల్గొన్నారు.

## జిఎం కమిటీ మెంబర్ గా రామారావు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్జీ-3 ఏరియాలో ఐ ఎన్ టి యు సి యూనియన్ గెలుపొందడం జరిగింది. అందులో భాగంగా ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎల్లంకి రామారావు యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు గెలుపులో కీలక పాత్ర పోషించడం జరిగినందున ఇటీవల యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో నియమించిన నూతన కమిటీలలో జి ఎం కమిటీ మెంబర్ గా రామారావును నియమించడం జరిగింది. వీరితోపాటు మిగతా కమిటీ సభ్యులను ఆర్జీ-3, ఏపీఎ జిఎంలు, ఇతర అధికారులతో పరిచయం చేయడం జరిగింది. అనంతరం రామారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులు, సహకారంతో సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు తక్షణమే స్పందించి కార్మికుల కోసం పనిచేస్తామని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, కనీస వేతనాల కమిటీ చైర్మన్, సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ జనక్ ప్రసాద్ కి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి, ధర్మపురి కి, ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కి, సహకరించిన వివిధ కమిటీ సభ్యులకు,ఐ ఎన్ టి యు సి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- జిల్లా ఉద్యాన, పట్టు శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి రైతులకు సూచించారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి బి. మంజువాణి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతులకు భావితరాల పంటగా పేర్కొన్నారు.హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ భూమి రెడ్డి మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు ఆయిల్ ఫామ్ వైపు వెళ్లాలని, దీన్ని సాగు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చని, తాను కూడా ఒక ఆయిల్ ఫామ్ రైతునేనని రైతులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ సిద్ధాంత లోహియా మాట్లాడుతూ కరీంనగర్, జగిత్యాల ఈ రెండు జిల్లాలలో ఆయిల్ ఫామ్ నర్సరీలు ఏర్పాటు చేశామని, గత 30 సంవత్సరాల నుండి పొద్దుతిరుగుడు ఆయిల్ బిజినెస్ చేయడంలో మంచి అనుభవం ఉందని తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ కోసం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో 30 ఎకరాలు భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలోనే భూమి పూజ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ భరత్, కంపెనీ నర్సరీ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వేణు, రైతులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓపెన్ హౌస్ ప్రదర్శన

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్ ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించారు. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలామందికి ఆసక్తి ఉంటుంది. వారి కోసమే స్టేషన్ లో ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక



పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు వివరించారు. ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డు ల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని గౌరవ కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్ష ల గురించి వివరించారు,. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి డైల్ 100, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది విధులు, షీ టీమ్స్ పనితీరు, మహిళా రక్షణ కోసం ఉన్న సాంకేతిక యాప్ ల గురించి, సైబర్ నేరాలపై డైల్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహనా కల్పించారు.

## కాంట్రాక్టర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా..

- ఎమ్మెల్యే సంజయ్

**సూర్య, మెట్‌పల్లి:-**



కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ లైసెన్స్ కాంట్రాక్టర్ల సంఘం సభ్యులు పెండింగ్ బకాయిలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సుమారు 6 కోట్ల రూపాయల చెక్కులు ట్రెజరర్ ఆఫీసులో పెండింగ్ లో ఉన్నాయని మంజూరయ్యేలా చూడాలని వినతిపత్రంలో ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ స్పందిస్తూ సంబంధిత మంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బూరం లక్ష్మణ్,ఉగిరి శ్రీనివాస్,గంగారెడ్డి, మహేందర్,లింబాద్రి, గడ్డం రాజిరెడ్డి, జక్కం బాబు, రామకృష్ణ, వేముల రవి, అందె సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## నూతన వీణవంక ట్రాన్స్ కో ఏఈ గా రజిత

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో చేపట్టిన బదిలీలో భాగంగా విద్యుత్ అధికారులు వీణవంక మండలంలో వీణవంక, చల్లూరు సెక్షన్ పరిధిలో పలువురు అధికారులు బదిలీ కాగా, వీణవంక నూతన ఏఈ గా రజిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే సబ్ ఇంజనీర్ గా రమ్యశ్రీ బాధ్యతలు స్వీకరించగా, పలువురు విద్యుత్ అధికారులు సాదరంగా స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలను అందజేస్తూ శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. నూతనంగా విచ్చేసిన వీణవంక లైన్స్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, రెడ్డిపల్లి ఏఎల్ఎం రాజేష్, వీణవంక ఏఎల్ఎం రాధాకృష్ణ, నర్సింగాపూర్ ఏఎల్ఎం భాస్కర్ లకు విద్యుత్ అధికారులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి లైన్ ఇన్స్పెక్టర్ ఆనందం, లైన్ మెన్లు రహీం, పాషా, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందించడం అభినందనీయం

- జిల్లా విద్యాధికారిణి మాధవి

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం జిల్లా విద్యాధికారిణి స్పోర్ట్స్ టి షర్ట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలపై ఆసక్తి పెంపొందించుటకు ఫిజికల్ డైరెక్టర్ సురేష్ పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు టీషర్ట్స్ కొనివ్వాలని సంకల్పంతో తనతో పాటు మిత్రులైన శ్రీనివాస్,లక్ష్మణ్, శేఖర్,కుమార్,చందు సహకారంతో 20,000 రూపాయల విలువ గల స్పోర్ట్స్ టి షర్ట్స్ విద్యార్థులకు అందించినందుకు వారిని.జిల్లా విద్యాధికారిని మాధవి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సరస్వతి,పాఠశాల హెచ్ఎం ఎస్ లక్ష్మణ్,పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సరోజన,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేల వాలిన వరి... దిగుబడి పై రైతుల ఆందోళన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలి వాన బీభత్సానికి మండల కేంద్రంతో పాటు పేరపల్లి, రొంపికుంట, సిద్ధిపల్లె, నాగారం, జూలపల్లి, పెంచికల్ పేట్, గుండారం, గొల్లపల్లి గ్రామాల్లో గల చాలా చోట్ల పలువురి రైతులకు చెందిన వరి పైరు నేలవాలింది. వరి గొలుసులు వేసి పొట్ట దశకు చేరుకుంది. మరో 20 రోజుల్లో కోతలు కోసే సమయంలో వరి పంట నేల వాలడంతో రైతులు పంట దిగుబడి పై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కల్పించకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి పెట్టారు. ఈ అకాల వర్షం తో పెట్టుబడి అయినా వస్తుందా.. లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సూర్య, మంథని**

మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలతో పాటు న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న సీఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ తెలియజేశారు. మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించిన సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి పర్మినెంట్ చేస్తామని, ఇంకా తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది అని,పది మాసాలు గడుస్తున్న కార్మికుల పట్ల ఎలాంటి వైఖరి గాని నిర్ణయం కానీ తీసుకోకపోవడం బాధాకరమని, కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఈనెల 25న చేపట్టబోయే చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కార్మికులు చిప్పకుర్తి చందు ,సింగారపు గట్టయ్య ,ఎడ్లపల్లి రాజయ్య, పోచమ్మ ,భాగ్య తదితరులు, పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సూర్య జమ్మికుంట**

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులలో పత్తిని అమ్ముకొని తగిన లాభాలు పొందాలని రైతులు గ్రామాలలోని దళారులను నమ్మి మోసపోవద్దని వరంగల్ ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్ అన్నారు .దక్షిణ భారతదేశంలోని రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుందిన జమ్మికుంట కాటన్ మార్కెట్ లో బుధవారం నూతన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు నిత్యం వందలాది గ్రామాల నుండి రైతులు తమ పత్తి ఉత్పత్తులను విక్రయించడానికి వస్తున్నారని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట మార్కెట్ యార్డులో నూతన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు . అకాల వర్షాల వల్ల ,శీతాకాలంలో వచ్చే మంచు ద్వారా పత్తిలో తేమశాతం అధికంగా ఉంటుంది కాబట్టి రైతులు మార్కెట్ యార్డ్ కు పత్తిని తీసుకువచ్చే ముందు తగు జాగ్రత్తలు పాటించి పత్తిలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకొని మంచి మద్దతు ధర పొందాలని రైతన్నలకు ఆయన తెలిపారు . సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జమ్మికుంట లోని వైభవ్ కాటన్ కార్పొరేషన్ ,వజ్రకల్ప కాటన్ ,లక్ష్మీ కాటన్ ,నరసింహ కాటన్ ,సీతారామ కాటన్ ,సరితా కాటన్ ,రాజశ్రీ కాటన్ మిల్లులను కేటాయించినట్లు ఆయన అన్నారు .సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521/-లు పొందగలని ,. తేమ శాతము 8% నుండి 12% మధ్యలో ఉన్న పత్తిని మాత్రమే సి.సి.ఐ. వారు కొనుగోలు చేసే వీలుందని ,12% మించిన పత్తిని సి.సి.ఐ. వారు కొనుగోలు చేయరు కాబట్టి రైతులు నీళ్ళు చల్లిన రంగు మారిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఇబ్బందులకు గురికా వద్దన్నారు . రైతు గుర్తింపు కొరకు ఆధార్ కార్డు (జిరాక్స్ కాపి), పట్టాదారు పాసు పుస్తకము కొత్తది (కొత్తది మంజూరి కాని యెడల పాత పుస్తకము) జిరాక్స్ కాపి తీసుకుని రావాలని ,కె.వై.సి. చేయబడినటువంటి బ్యాంకు ఖాతా పుస్తకములోని మొదటి రెండు పేజీలు అనగా పేరు, ఫోటో, ఖాతా నెంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ఇతర వివరములు ఉండే విధముగా జిరాక్స్ కాపీ తప్పకుండా రైతుల వెంట ఉండాలని , పత్తి అమ్ముకునే సమయములో ఆధార్ ప్రమాణికము చేయవలసి ఉన్నందున, బయోమెట్రిక్ వేలిముద్ర ఫోటో తీసుకోవలసి ఉంటుంది. రైతు తప్పనిసరిగా సి.సి.ఐ. కొనుగోలు కేంద్రమునకు రావలసి ఉంటుంది. పత్తి పంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తదుపరి, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సి.సి.ఐ. వారు డబ్బులు జమ చేసే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా అనుసంధానం కానిచో డబ్బులు జమ చేయబడవు. వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను సెల్ నెంబరు మీ ఆధార్ అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోగలరు. అనుసంధానం లేనిచో ఆధార్ సెంటర్, బ్యాంకునకు వెళ్ళి ఆధార్ నమోదు చేయించుకోవాలి దీని ద్వారా సీసీఐ కొనుగోలు కేంద్రానికి ,రైతుల మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా క్రయవిక్రయాలు సజావుగా సాగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు .అంతకుముందు వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన రైతు నల్ల రవీందర్ రెడ్డి కి చెందిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేసి వైభవ్ కాటన్ కు తరలించారు .ఈ కార్యక్రమంలో డి. డి. యం వి. పద్మావతి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ , ఆర్. డి. వో రమేష్ బాబు,అర్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ,సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది ఖరీదు వ్యాపారస్తులు రైతులు, హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీ ఏ లను వెంటనే విడుదల చేయాలి

**- డిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సార్ల సంపత్**

**సూర్య, ఇల్లందకుంట**



ప్రభుత్వ ఉద్యోగులందరికి పెండింగ్ లో ఉన్న మూడు డీ ఏ లను తక్షణం చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఈనెల 26 న జరిగే క్యాబినెట్ సమావేశంలో దీపావళి కానుకగా మూడు డీఏ లను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అదే విదంగా ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్ మెంట్ తో పీఆర్ సీ నివేదికను తెప్పిచుకొని అమలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. పెండింగులో ఉన్న మెడికల్, సరెండర్, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలన్నారు. 317 జీఓ బాధితుల సమస్యను పరిష్కరిం చాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని(ఈ హెచ్ ఎస్) అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పటిష్ఠంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డిమాండ్స్ డే సందర్భంగా ఉద్యోగస్తుల నిరసన

**సూర్య, హుజురాబాద్**

పోస్టల్ ఎంప్లాయిస్ కేంద్ర సంఘాల జేఏసీ పిలుపు మేరకు హుజురాబాద్ పోస్ట్ ఆఫీస్ ముందు బుధవారం ఉద్యోగస్తులు డిమాండ్స్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని తపాలా కార్యాలయాల ముందు డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యు. మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన తపాల కార్యాలయం ఎదుట పోస్టల్ ఉద్యోగులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి డిమాండ్స్ డే సందర్భంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సి నాయకులు పత్తి అమర్నాథ రెడ్డి, సిహెచ్ ప్రవీణ్, ఏ. సందీప్, ఎస్. వేణు గోపాల్, ఎం. శ్రీనివాస్, గ్రూప్ డి, పోస్టుమాన్ డివిజన్ కార్యదర్శి బానోతు తిరుపతి నాయక్, ఏ సత్యం, హరీష్, జిడిఎస్ నాయకులు ఈబి సతీష్, ఏం. స్వామి, రాజేష్, శివాజీ, అపూర్వ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడారంగానికి పెద్దపీట

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండలంలోని భూపతిపూర్ మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాలయాల క్రీడోత్సవాలను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సీఎం కప్ - 2024 నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశం, ఎంజెపి విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదవ వార్డ్ కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు ప్రధాన మురికి కాలువపై కల్వర్టు నిర్మాణానికి మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి భూమి పూజ చేశారు.సుభాష్ నగర్ ప్రధాన మురికి కాలువపై కల్వర్టు నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్లు దారుణం అరుణ,గడ్డం చెందిన ఆధ్వర్యంలో చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి భూమి పూజ చేశారు. మున్సిపల్ జనరల్ నిధుల నుండి 14 లక్షల రూపాయలు పరిపాలన ఆమోదం పొంది కాలువ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల అవసరాల ను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కార దిశగా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం చందన భగవాన్,సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ,మున్సిపల్ డిఈ వాణి, మున్సిపల్ అధికారులు,సిబ్బంది,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## ఆరవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**




తాజా మాజీ సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సిరిసిల్లలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికీ ఆరవ రోజుకు చేరాయి. దీక్షలలో చందుర్తి,కోనరావుపేట మండలాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్ లు కూర్చున్నారు.సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఆరవ రోజు కూడా కొనసాగాయి.వీరి దీక్షలకు సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడేపు రవీందర్, పిడిఎస్యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్,సాయికుమార్, సాగర్,రుద్రంగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్,డైరెక్టర్ ఇస్మాయిల్,కొలనూరు సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారు.గ్రామాలలో సర్పంచులు ఎన్నో వ్యయ ప్రయాసలకు వచ్చి గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నారని అప్పులు చేసి గ్రామంలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం తో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి,కార్యదర్శి గాండ్ల సుమతి,గున్నాల లక్ష్మణ్,కోశాధికారి వెన్నమనేని వంశీకృష్ణా రావు,కోల నరసయ్య తదితర పాల్గొన్నారు.

## చలికాలంలో విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పించండి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

**- హాస్టల్ వెల్ఫేర్ RCO అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

శీతాకాలంలో ప్రభుత్వ సంక్షేమ, ఇతర ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోషల్ వెల్ఫేర్ స్కూల్స్, కాలేజీలు, మహాత్మా గాంధీ జ్యోతి పూలే , కేజీవీబీ, మోడల్ స్కూల్, రెసిడెన్సియల్ , ప్రభుత్వ హాస్టల్లో ఉన్న మౌళిక వసతులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులైన వచ్చే సీజన్లో, విద్యార్థులకు, వేడి నీరు, అందించడానికి గ్రీజర్స్ లేదా ఎక్కువమంది ఉన్న విద్యార్థులకు సోలార్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ మరియు పంచాయతీరాజ్ TSWIDCలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్న పాఠశాలలకు మౌలిక వసతులైన మూత్రశాలను సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్, పంచాయతీరాజ్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్, సాయి బాబా, రాజు కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలి.

**-ముదిరాజ్ సంఘ పంక్షన్ హాల్ ప్రారంభించిన న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**

ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలని న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు.గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామ ముదిరాజ్ సంఘ పంక్షన్ హాల్ ను న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ప్రారంభించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ముదిరాజులు అన్ని విధాలుగా ముందుడాలని ఎల్ల వేళలా వారికి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ జిల్లా . మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ రామచంద్రం వైస్ చైర్మన్ శేఖర్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహసభ ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు.గంభీరావుపేట మండల అధ్యక్షులు శతరవేని లక్ష్మన్ గజసింగవరం సంఘం అధ్యక్షులు రాయలింగు వెంకటయ్య బొయిని నర్సయ్య జజ్జ రి శంకర్ ఉపాధ్యక్షులు అల్లే రాజు బాలమల్లే శం జజ్జ రి అంజయ్య సంఘ సభ్యులు గ్రామస్తు లు తదితరులు పాల్గో నారు.